• విజ్ఞతతో ఓటు వేయండి




నక్లెస్ ప్రైడ్ అపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తలసాని, హాజరైన అపార్ట్‌మెంట్ వాసులు

# విజన్ ఉన్న ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి

## ఎన్నికల ప్రచారంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

బన్సీలాల్‌పేట్/అమీర్‌పేట్/బేగంపేట, నవంబర్ 26 : గత తొమ్మిదిన్నర ఏండ్లలో రాష్ట్రం, హైద్రాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి జరిగిందని, అందుకే విద్యావంతులు విజ్ఞతతో ఓటు వేసి అద్భుతమైన పాలన అందిస్తున్న బీఆర్‌ఎస్‌కు మద్దతు ఇవ్వాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం బన్సీలాల్‌పేట్‌లోని నెక్లెస్ ప్రైడ్ అపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. మినీ ఇండియా లాంటి నక్లెస్ ప్రైడ్‌లో అన్ని వర్గాల ప్రజలు ఉన్నారని, నగరాభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలంటే దూరదృష్టి కలిగిన సీఎం కేసీఆర్ లాంటి విజన్ ఉన్న నాయకుడు మనకు అవసరమన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా, సురక్షిత తాగునీటి పంపిణీ, శాంతిభద్రతల పరిరక్షణ వలన వ్యాపారాల నిర్వహణ, పండుగలు పర్వదినాలను ఆనందంగా జరుపుకోవడం, ఫ్లైఓవర్లు, రోడ్ల నిర్మాణంతో కనెక్టివిటి పెరగడం, వ్యాపారాభివృద్ధి విస్తరించండంతో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయన్నారు. ఈ సమావేశంలో తలసాని సాయికిరణ్ యాదవ్, బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కే.హేమలత, బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి జీ.పవన్‌కుమార్ గౌడ్, కే.లక్ష్మీపతి, నెక్లెస్ ప్రైడ్ రెసిడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉపేందర్, కోశాధికారి దీపక్, సభ్యులు డాక్టర్ హరినాథ్, చంద్రశేఖర్, ఆనంద్ బాంగ్, భాను, శుభ, తిరుపతిరాజు, దినేశ్‌లు పాల్గొన్నారు.



సివిటస్ అపార్ట్‌మెంట్ వాసులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న తలసాని

### • మౌలిక వసతుల కల్పనతోనే అభివృద్ధి

సనత్‌నగర్ పారిశ్రామికవాడలో ప్రధాన రహదారికి దూరంగా ఉంటున్న మా అపార్ట్‌మెంట్‌కు సరైన రహదారి సదుపాయం లేని కారణంగా దాదాపు సంవత్సర కాలం పాటు తీవ్ర ఇబ్బందులు పడ్డాం. విషయాన్ని స్థానిక కార్పొరేటర్ ద్వారా సమస్యను మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ దృష్టికి తీసుకెళ్లడంతో నడక దారికి కూడా సరిగా లేని మా అపార్ట్‌మెంట్‌కు చక్కటి సీసీ రోడ్డుతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించారంటూ సనత్‌నగర్‌లోని సివిటస్ అపార్ట్‌మెంట్ మహిళలు సనత్‌నగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సమక్షంలో చేసిన ప్రసంగంతో సభలో హర్షధ్వనాలు వెల్లువెత్తాయి. తన ఎన్నికల ప్రచారంలో భాగంగా సనత్‌నగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్ సనత్‌నగర్‌లోని సివిటస్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని అక్కడి నివాసితులతో మాట్లాడారు.

### పార్కుల అభివృద్ధికి పెద్దపీట

ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే పార్కుల అభివృద్ధికి గడిచిన తొమ్మిదేళ్ల కాలంలో పెద్దపీట వేసినట్టు సనత్‌నగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. తన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఉదయం సనత్‌నగర్‌లోని కేఎల్‌ఎన్ పార్కులో వాకర్లను కలిశారు. ఈ సందర్భంగా పార్కును అద్భుత రీతిలో తీర్చిదిద్దిన తలసానికి వాకర్లు తమ మద్దతు పలికారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ ప్రజలు కోరుకుంటున్న అభివృద్ధికి తాను చేసి చూపించానని, ఇప్పుడు తమ ఓటు ద్వారా మద్దతు పలికితే రాబోయే రోజుల్లో అభివృద్ధి మరింత వేగవంతమవుతుందన్నారు.

### బీఆర్‌ఎస్ జెండా ఎగరాలి



ప్రచారంలో భాగంగా గులాబీ బెలూన్లను ఎగురవేస్తున్న, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

### అభివృద్ధిని చూసి ఓటు వేయండి

సనత్‌నగర్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి గమనించి బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించాలని సనత్‌నగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి , మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ కోరారు. రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని పాన్ బజార్, విక్టోరియా గంజ్, ఓల్డ్ గ్యాస్ మండి ప్రాంతాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు బస్తీవాసులు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాంగోపాల్‌పేట్ మాజీ కార్పొరేటర్ అరుణగౌడ్, డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసగౌడ్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అక్కా..మరువద్దు: రాంగోపాల్‌పేట్ డివిజన్‌లో మహిళను ఓటు అడుగుతున్న మంత్రి తలసాని



తలసానికే మా మద్దతు: బీఆర్‌ఎస్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేసి ప్రతిజ్ఞ చేస్తున్న హమాలీబస్తీ వాసులు

### • మంత్రి తలసాని ఎన్నికల సిత్రాలు



రాంగోపాల్‌పేట్ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న మంత్రి తలసాని



రాంగోపాల్‌పేట్ డివిజన్‌లో..



క్యాథలిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంత్రి తలసాని గెలవాలని ప్రార్థనలు చేస్తున్న సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి తలసాని సాయికిరణ్ యాదవ్ తదితరులు



బోయిగూడలో మంత్రి తలసానికి మద్దతుగా ఇంటింటి ప్రచారం



బన్సీలాల్‌పేట్‌లోని డీ-క్లాస్‌లో మంత్రి తలసానికి మద్దతుగా ఇంటింటి ప్రచారం



భోలక్‌పూర్‌లో మంత్రి తలసానికి మద్దతుగా..



75వ ఎన్‌సీసీ దినోత్సవాన్ని పురస్కరించుకోని ఏపీ అండ్ తెలంగాణ 1 టీఈ ఎంఈ యూనిట్ వారి ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని జింఖానా మైదానంలో ఉన్న అమరవీరుల స్థూపం వద్ద ఆదివారం కమాండెంట్ కల్నల్ పీయూష్ శ్రీవాస్తవతో కలిసి నివాళులర్పించారు. – బేగంపేట్ నవంబర్ 26: